BHARATH SAMACHAR DIGITAL

7, అక్టోబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

AMR ఫ్యాషన్ క్లబ్ ప్రారంభించిన SI



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: ఇనుగుర్తి మండల కేంద్రంలో నాగెల్లి అమర్ ఏర్పాటు చేసిన నూతన AMR ఫ్యాషన్ క్లబ్‌ను SI పి. నరేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా SI మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ దుస్తులు అవసరమని, స్వయం శక్తితో ఎదిగేందుకు డ్రెస్సులకు సంబంధించిన ఫ్యాషన్ క్లబ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అమర్‌ను అభినందించారు.



ప్రజలు ఫ్యాషన్ క్లబ్‌ను సద్వినియోగం చేసుకోవాలని SI సూచించారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన డ్రెస్సులను సరసమైన ధరలకు అందించాలనే లక్ష్యంతో ఇనుగుర్తి మండల కేంద్రంలో AMR ఫ్యాషన్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రొప్రైటర్ అమర్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో దార్ల రామ్మూర్తి, గండు నాగన్న గౌడ్, థామస్ రెడ్డి, దాసరి ప్రకాష్, పప్పుల వెంకన్న (108), పప్పుల వెంకన్న (టీచర్), నాగెల్లి వెంకటేష్, దార్ల భాస్కర్, మోటమారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar